**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM


సంపుటి:04 | సంచిక:242 | సోమవారం మార్చి 30, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కేరళ అప్పు

## రూ.5లక్షల కోట్లు దాటింది - ప్రధాని మోదీ

**జాతీయ స్థాయిలో కలిసి పనిచేసే ఈ రెండు కూటములు, రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థులుగా నటిస్తూ దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు.**

- **అప్పుల ఊబిలో కేరళ: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని, కేరళ అప్పులు రూ. 5 లక్షల కోట్లు దాటాయని ప్రధాని విమర్శించారు.**
- **జీతాల చెల్లింపు కష్టం: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి చేరుకుందని ఆరోపించారు.**
- **మార్పు కోరుకుంటున్న ప్రజలు: కేరళలో ఈసారి మార్పు స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజలు ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములకు స్వస్తి పలకాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు.**



కేరళ ప్రజలు అధికార మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం ఉందని, మార్పు సందేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాలక్కడ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటముల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దశాబ్దాలుగా ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని దోచుకున్నాయని ఆరోపించారు. వీరి వాగ్దానాలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.పేజి 2లో ▶

# లక్ష్యం లేని యుద్ధమా..

**నెలరోజుల పోరులో ట్రంప్ సాధించిందేమిటి..?**



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ప్రారంభమై నెల రోజులు గడిచింది. యుద్ధం ప్రారంభానికి ముందు ఇరాన్‌లో నాయకత్వ మార్పే లక్ష్యమన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. ఒకట్రెండు వారాల్లో ఈ ఆపరేషన్ ముగుస్తుందన్నట్లు సంకేతాలిచ్చారు. పోరు ప్రారంభమైన తర్వాత ఆయన తీరు మారింది. ఓసారి యుద్ధం ముగిస్తామని, మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడతామని.. ఇలా పొంతన లేని ప్రకటనలు ఆయన నోటి నుంచి వెలువడ్డాయి. వెలువడుతూనే ఉన్నాయి. యుద్ధానికి వెళుతున్నప్పుడు లక్ష్యం స్పష్టంగా ఉండాలి. నెల రోజుల యుద్ధ గమనాన్ని పరిశీలిస్తే,

పేజి 2లో ▶

## ఇంధన సంక్షోభం వేళ.. శ్రీలంకకు భారత్ సాయం



పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో భారత్ తన ఉదారతను చాటుకుంది. చమురు కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీలంక కు 38వేల మెట్రిక్ టన్నుల పెట్రోలియంను అత్యవసర సహాయం కింద ఆ దేశానికి సరఫరా చేసింది.పేజి 2లో ▶

# 'తల్లిదండ్రుల సంరక్షణ'

## బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం



నైతిక బాధ్యత: పిల్లల ఎదుగుదల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారని, అయితే రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లల తీరు సమాజం తలదించుకునేలా ఉందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

2లో ▶

## బీఆర్ఎస్ పాలనలో వేసిన మూడు హౌస్ కమిటీలు ఏమయ్యాయి?: భట్టి విక్రమార్క



2లో ▶

## సీఎం తమ్ముడు, బావమరిదిపై విచారణకు సిద్ధమా?: హరీశ్‌రావు సవాల్



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సవాల్ విసిరారు. "నా బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నా బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధం. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా? హౌసింగ్ కమిటీ కాదు.. సీబీసీఐడీ కాదు.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దాం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు నేను సిద్ధం.. సీఎం సిద్ధమా?పేజి 2లో ▶

## బీఆర్ఎస్ నేతల మంత్రాలకు చింతకాయలు రాలవు: సీఎం రేవంత్



హైదరాబాద్: బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీని కేసీఆర్ తుంగలో తొక్కారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. అప్పట్లో సీనియర్లను కాదని..

2లో ▶

## నిధుల కోసం మంత్రులు, సీఎం చుట్టూ తిరగాలా?:



2లో..

# అమరావతికి చట్టబద్ధత..

**అమిత్‌షాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోదీ, అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న తన చేతులమీదుగా రాజధానికి శంకుస్థాపన జరిగిన విషయాన్ని వెంకయ్య గుర్తుచేశారు.

పేజి 2లో ▶



## ఏపీలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ




2లో..

# మూలపేట పోర్టుపై

## వైకాపావి పచ్చి అబద్ధాలు: అచ్చెన్నాయుడు



టెక్కలి: శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేటలో జరుగుతున్న పోర్టు నిర్మాణంపై వైకాపా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. సోమవారం వైకాపా నేతలు పోర్టును సందర్శించనున్న నేపథ్యంలో ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోటబొమ్మాళిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మూలపేట పోర్టు పనులపై ప్రత్యేక వీడియోను విడుదల చేసి, కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. అప్పట్లో అన్నింటికీ అనుకూలమైన భావనపాడులో పోర్టు నిర్మాణం కోసం తాము అనుమతులు తీసుకొచ్చే సమయంలో ప్రభుత్వం మారిపోయిందని తెలిపారు.

పేజి 2లో ▶

# తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు

## జై తెలుగుదేశం. జై జైతెలుగుదేశం రంగాపురం సర్పంచ్ ముసునూరి రాము ఆధ్వర్యంలో

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 29**



గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు యువకులకు మరియు అభిమానులకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు రంగాపురం సర్పంచ్ ముసునూరి రాము ఆదేశాల మేరకు ఈరోజు రంగాపురంలో గల స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద పండగ వాతావరణం లాగా ఆవిర్భావ దినం జరిగింది ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు అభిమానులకు ఈ కార్యక్రమాని విజయవంతం చేశారు

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి శాఖ ఆధ్వర్యంలో

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి29**



చింతలపూడి మండలం నామవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు ఆదివారం కంటి వైద్య శిబిరం నిర్వహబడింది. కంటి వైద్యులు డాక్టర్ కె. సురేంద్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. చింతలపూడి సాయి రాఘవేంద్ర మెడికల్ షాపు యజమాని కొనకళ్ల శ్రీనివాస్ కళ్ళ అద్దాలు, మందుల నిమిత్తం ? 20,000/- విరాళం ఇచ్చారు. అనంతరం మానవత మాసాంతర సమావేశం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమం లో నామవరం సర్పంచ్ జరబల వెంకటేశ్వర రావు, మానవత చింతలపూడి శాఖ అధ్యక్షులు యడ్లపల్లి శ్రీనివాస రావు, కార్యదర్శి మన్యం సత్యేంద్ర కుమార్, ఛైర్మన్ ఆర్నేపల్లి అప్పారావు, కో ఛైర్మన్ ముప్పిడి శామ్యూల్, కన్వీనర్ కాండ్రేగుల నాగ చిన్నారావు, డైరెక్టర్ అన్నవరపు రాజారావు, జరబల జేత్య, ముక్కు అప్పారావు, వేల్పుల వాసు దేవ రావు తదితరులు పాల్గొన్నారు.

# నార్పలలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**నార్పల, జన సముద్రం మార్చి 29:**



నార్పలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.టిడిపి నాయకుడు ఆకుల విజయకుమార్ (బాబు) ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రంగాపురం సర్పంచ్ కుల్లాయప్ప, మాజీ కోఆప్షన్ సభ్యుడు మొహమ్మద్ సాలెహ, వార్డ్ మెంబర్ నాగభూషణం, బండ్లపల్లి శివారెడ్డి, గూగూడు ఓబులేసు, రంగాపురం విలేజ్ సెక్రటరీ నెలకుర్తి హరీష్, నెలకుర్తి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ నాయుడు మాట్లాడుతూ, పార్టీకి కార్యకర్తలే బలమైన పునాదులని పేర్కొన్నారు. "ప్రజలే దేవుళ్లు -- సమాజమే దేవాలయం" అనే సిద్ధాంతంతో ఎ న్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువ నాయకుడు నారా లోకేష్ బాబు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.ఇలాగే అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీతానగరంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు

**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 29/జనసముద్రం న్యూస్**



మండలంలోని చినకొండేపూడి రామాలయం వేదికగా రాజానగరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 'పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్' వర్క్ షాప్ శని, ఆదివారాల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, పార్టీ సిద్ధాంతాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజానగరం అసెంబ్లీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పాలడుగుల శ్రీవిద్య, జిల్లా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి సుబ్బారావు, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఖండవల్లి సాయి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టాడి వెంకటరమణ, సాంబేపు బాలయోగి, వడ్లమూరి రామరాజు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'తల్లిదండ్రుల సంరక్షణ' బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

కేంద్ర చట్టం కంటే మెరుగ్గా: 2007 నాటి కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు నెలకు గరిష్ఠంగా రూ. 10 వేలు మాత్రమే ఇచ్చే వీలుందని, ఆ పరిమితిని అధిగమించి వృద్ధులకు మెరుగైన అండగా నిలవడమే ఈ కొత్త చట్టం లక్ష్యమని తెలిపారు.అందరికీ వర్తింపు: ఈ చట్టం కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే కాదు, ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ పాలనలో వేసిన మూడు హౌస్ కమిటీలు ఏమయ్యాయి?: భట్టి విక్రమార్క

హైదరాబాద్: శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తప్పుబట్టారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభలో నిరసన కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా సంప్రదాయాలు తెలిసిన కేటీఆర్, హరీశ్‌రావు కూడా దారుణంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మైనింగ్ అక్రమాలపై అడిగిన వెంటనే సీబీసీఐడీ విచారణకు ఆదేశించామన్నారు.

బీఆర్ఎస్ పాలనలో వేసిన మూడు హౌస్ కమిటీల నివేదికలు ఏమయ్యాయని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. గతంలో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారన్నారు. ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం సరికాదని.. సభ హుందాతనాన్ని కాపాడాలని కోరారు. సభలో ప్రజాసమస్యలపై చర్చ జరగకూడదని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గతంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని భూములు లాక్కున్నారని.. వందలాది ఎకరాలు కబ్జా చేసిన వ్యవహారంపై హౌస్ కమిటీ వేయాలన్నారు.

కౌశిక్‌రెడ్డి తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆగ్రహం

శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీరుపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి విషయంలో కౌశిక్‌రెడ్డి ప్రవర్తించిన తీరును వారు తప్పుబట్టారు. కడియం శ్రీహరికి ఆయన క్షమాపణలు చెప్పాలని.. సభ నుంచి సస్పెండ్ చేయాలని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ నేతల మంత్రాలకు చింతకాయలు రాలవు: సీఎం రేవంత్

దళిత నేత భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేతను చేసిందన్నారు. దళిత నేత ప్రతిపక్ష నేతగా ఉండకూడదని బీఆర్ఎస్ కుట్ర చేసిందని.. ఎమ్మెల్యేలను లాక్కుని ఆ హోదా రాకుండా చేశారని రేవంత్ ఆరోపించారు. శాసనసభలో సీఎం మాట్లాడుతూ బీఆర్ఎస్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

"వ్యక్తిగతంగా భట్టి విక్రమార్కను బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు టార్గెట్ చేసి అవమానిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది దళితులకు అవకాశాలు ఇచ్చింది. దళితుడి ముందు కేసీఆర్ చేతులు కట్టుకుని నిలబడాలని గడ్డం ప్రసాద్‌కుమార్‌కు స్పీకర్‌గా అవకాశం కల్పించాం. దళితుడు స్పీకర్‌గా ఉన్నారని శాసనసభకు కేసీఆర్ రావడం లేదు. దళిత మంత్రిని అవమానించేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించారు.

బంధువుల కంపెనీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని బెదిరించేందుకు ప్రయత్నిస్తున్నారు. గత 12 ఏళ్ల మైనింగ్ అక్రమాలపై సీబీసీఐడీ విచారణ చేపడుతుంది. అక్రమాలపై ఆధారాలు ఉంటే బీఆర్ఎస్ నేతలు సీఐడీకి ఇవ్వాలి. మైనింగ్ శాఖలో జరిగిన అక్రమాలను వెలికి తీసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం. హరీశ్‌రావు కారణంగా తాను ఇరుకున పడ్డానని కేటీఆర్ ఆగ్రహంగా ఉన్నారు. బీఆర్ఎస్ నేతల మంత్రాలకు చింతకాయలు రాలవు. ఇక్కడ ఉన్నది రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క. రేవంత్ ముందు బీఆర్ఎస్ నేతల బెదిరింపులు నడవవు" అని రేవంత్ అన్నారు.

# కేరళ అప్పు రూ.5లక్షల కోట్లు దాటింది - ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

"కేరళ దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య చిక్కుకుపోయింది. మేం అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. అనేక కుంభకోణాలకు పాల్పడుతూ రెండు కూటములు అధికారాన్ని మార్చుకుంటున్నాయి. కానీ, ఒకరిపై ఒకరు ఏనాడూ చర్యలు తీసుకోలేదు. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ రాష్ట్రాన్ని దోచుకున్నాయి. అంతేకాదు.. జాతీయ స్థాయిలో ఈ రెండు కూటములు పార్టీలు కలిసి పనిచేస్తాయి. రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థులుగా నటిస్తాయి" అని ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

**నారీశక్తికి నీళ్లొదిలిన కేరళ!**

"రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం నాశనం చేసింది. రాష్ట్రం అప్పు రూ.5లక్షల కోట్లు దాటింది. కొన్నేళ్లలోనే విపరీతంగా పెరిగింది. రాష్ట్ర ఉద్యోగులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్డీయే అధికారంలోకి వస్తే అవినీతిపరుల నుంచి డబ్బును రికవరీ చేసి రాష్ట్రాభివృద్ధికి ఖర్చు చేస్తాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలాఉంటే, రాష్ట్రంలో ఏప్రిల్ 9న పోలింగ్, మే 4వ తేదీన కౌంటింగ్ జరగనుంది.

# లక్ష్యం లేని యుద్ధమా..

మొదటిపేజీ తరువాయి

ఓ లక్ష్యం లేకుండా ఈ యుద్ధంలోకి అగ్రరాజ్యం దిగిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.యుద్ధం ప్రారంభంలో మూడు లక్ష్యాలే తమకు ఉన్నాయని పెంటగాన్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తర్వాత పలువురు ఉన్నతాధికారులు తమకు నాలుగు యుద్ధ లక్ష్యాలు ఉన్నాయన్నారు. ట్రంప్ వీరందరి కంటే మరో అడుగు ముందుకు వేసి, అమెరికాకు ఐదు యుద్ధ లక్ష్యాలు ఉన్నాయని ఇటీవల ప్రకటించారు. ఇరాన్ క్షిపణి దాడుల సామర్థ్యాన్ని తగ్గించడం, ఆయుధ తయారీ యూనిట్లను ధ్వంసం చేయడం, నౌకా, వాయుసేనలను నిర్వీర్యం చేయడం, అణుకేంద్రాలను ధ్వంసం చేయడం, పశ్చిమాసియాలోని మిత్రదేశాలకు రక్షణ కల్పించడం తమ లక్ష్యాలని ట్రంప్ తెలిపారు. మరి ఈ నెల రోజుల యుద్ధంలో ఎన్నింటిని అమెరికా సాధించిందో పరిశీలిద్దాం.

# తెదేపా.. తరతరాల తెలుగువారి ఆకాంక్షలకు ప్రతిరూపం

మొదటిపేజీ తరువాయి

పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలనే ఆయన సిద్ధాంతాన్ని సదా పాటిస్తున్నామన్నారు. తెదేపా కార్యకర్తల పార్టీ అని అన్నారు. ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ అని.. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్తకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం తెదేపా పుట్టిందని పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచిందని తెలిపారు. తెదేపా ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందని గుర్తుచేశారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెదేపా అని పేర్కొన్నారు. ప్రపంచంలో తెలుగువారిని మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

# మూలపేట పోర్టుపై

## వైకాపావి పచ్చి అబద్ధాలు: అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

అంత భూమి సేకరించి పరిహారం ఇవ్వలేక వైకాపా ప్రభుత్వం మూలపేట పోర్టుకు మార్పు చేసి, ఎన్నికలకు ఏడాది ముందు కొబ్బరికాయ కొట్టిందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చేసరికి కేవలం 22 శాతం పనులు మాత్రమే జరిగాయని, ఇప్పుడు 75శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు.పోర్టుకు రహదారి సౌకర్యం కల్పించలేని వైకాపా నేతలకు అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. ఉప్పు భూముల సేకరణ కోసం కనీసం దరఖాస్తు చేయలేకపోయారని అన్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఎన్నో ప్రయత్నాలు చేసి.. ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసి 360 ఎకరాల ఉప్పుభూమిని 99 ఏళ్లకు లీజుకు తీసుకురావడంతో పనులు జరగడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఈ 22 నెలల్లో ఏం అభివృద్ధి జరిగిందో తెదేపా శ్రేణులు దీటుగా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. 2029 నాటికి టెక్కలి నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఏపీఈడీబీ సీఈవోగా షాన్‌మోహన్, ఏపీఐఐసీ ఎండీగా ఎ.ఎస్.దినేశ్‌కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా సాయికాంత్ వర్మ, విశాఖ కలెక్టర్‌గా అభిషిక్త్ కిశోర్, కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఎం.ఎన్.హరేందిర ప్రసాద్, అల్లూరి జిల్లా కలెక్టర్‌గా టి.నిశాంతి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా తమీమ్ అన్సారియాను ప్రభుత్వం నియమించింది.

# నిధుల కోసం మంత్రులు, సీఎం చుట్టూ తిరగాలా?:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడం లేదని ఆక్షేపించారు. మంత్రుల నియోజకవర్గంలో మాత్రమే బిల్లులు వస్తున్నాయని, ప్రభుత్వం అంటే మంత్రులు మాత్రమే కాదని వ్యాఖ్యానించారు. నిధుల కోసం మంత్రులు, సీఎం చుట్టూ తిరగాలా? అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రభుత్వం ఏం చేసినా.. ఖమ్మం జిల్లాకే వెళ్తున్నాయన్న టాక్ ఉందని అన్నారు. సీఎం తన సొంతనియోజకవర్గం కొడంగల్‌ను అభివృద్ధి చేసుకున్నట్లు.. మునుగోడులో చేసుకోవాలని ఉండదా? అని నిలదీశారు. మధిర, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకే లిఫ్టులన్నీ తరలిస్తున్నారని ఆరోపించారు. " ప్రజలకు న్యాయం చేయకపోతే నేను ఈ పదవిలో ఉండటానికి అనర్హుడ్ని. రెండున్నరేళ్లుగా మనోవేదనతో రగిలిపోతున్నా. ఇప్పుడు అవకాశం వచ్చింది.. మాట్లాడుతున్నా. ప్రాంతాలు, నియోజకవర్గాలపై వివక్ష చూపొద్దు" అని రాజగోపాల్‌రెడ్డి హితవు పలికారు.

# అమరావతికి చట్టబద్ధత..

## అమిత్‌షాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం అందించిన సాయం గురించి ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. 2019 తర్వాత జరిగిన పరిణామాలు, ఎదురైన ఇబ్బందులను వివరించారు. భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదించాలని వెంకయ్య నాయుడు కోరారు. ఈ విషయంపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. తన మంత్రిత్వ శాఖ నుంచి అన్నీ క్లియర్ అయ్యాయని, క్యాబినెట్‌లో పెట్టి ఆమోదించడం ఒక్కటే మిగిలింది అని అమిత్ షా అన్నట్లు వెంకయ్య తెలిపారు.

# సీఎం తమ్ముడు, బావమరిదిపై విచారణకు సిద్ధమా?: హరీశ్‌రావు సవాల్

మొదటిపేజీ తరువాయి

పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి రేవంత్‌రెడ్డి దొరికిపోయారు. ఏ పని కోసం నేనెప్పుడూ పొంగులేటికి ఫోన్ చేయలేదు. పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైంది. తప్పు జరిగిందని సీఎం, మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకొన్నారు. సీఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉంటాయి. వాళ్లు భూములను చెరిసగం పంచుకుంటారు. సభా సంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారు. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

# ఇంధన సంక్షోభం వేళ.. శ్రీలంకకు భారత్ సాయం

మొదటిపేజీ తరువాయి

కొలంబోలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. భారత ప్రధాని మోదీ, శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిసనాయకే ఇటీవల ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారత్ నుంచి ఆ దేశానికి సాయం అందింది. 20వేల మెట్రిక్ టన్నుల డీజిల్‌తో పాటు 18వేల మెట్రిక్ టన్నుల పెట్రోల్ తాజాగా కొలంబో నౌకాశ్రయానికి చేరుకున్నట్లు హైకమిషన్ పేర్కొంది. క్లిష్ట సమయంలో సాయం అందించినందుకు.. భారత్‌కు శ్రీలంక కృతజ్ఞతలు తెలిపింది. ఈ మేరకు అక్కడి ప్రతిపక్ష నాయకుడు సజిత్ ప్రేమదాస ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# ఎగ్జిట్ డోర్ తెరిచేందుకు ప్రయత్నించిన ఇండిగో ప్రయాణికుడు

ఇంటర్నెట్ డెస్క్: ఇండిగో విమానంలో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. విమానం గాల్లో ఉండగా ఓ ప్రయాణికుడి వింత చేష్టలు తోటి ప్రయాణికులను కలవరపాటుకు గురిచేశాయి. ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ను తెరిచేందుకు ప్రయత్నించడంతో ఆందోళన వాతావరణం నెలకొంది. దీంతో అతడిపై అధికారులు కేసు నమోదు చేశారు.

బెంగళూరు నుంచి వారణాసికి 6జు-185 ఇండిగో విమానం శనివారం బయలుదేరింది. టేకాఫ్ అయిన 15 నిమిషాలకే ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన మహమ్మద్ అద్నాన్ అనే ప్రయాణికుడు వింతగా ప్రవర్తించడం ప్రారంభించాడు. విమానం గాల్లో ఉండగానే ఎమర్జెన్సీ డోర్‌ను తెరిచేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన విమాన సిబ్బంది అతడిని మందలించారు. అయినప్పటికీ ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు మరోసారి తన చేష్టలతో గందోరగళం సృష్టించాడు. విమానం 500 అడుగుల ఎత్తులో ఉండగా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ను మళ్లీ తెరిచేందుకు ప్రయత్నించాడు. సిబ్బంది పైలట్‌కు సమాచారం అందించారు. భద్రత చర్యల్లో భాగంగా పైలట్ ల్యాండింగ్ నిలిపివేసి విమానాన్ని గాల్లోనే తిప్పారు. అనంతరం సురక్షితంగా వారణాసిలో ల్యాండ్ చేశారు. దీంతో ప్రయాణికులంతా ఊపిరిపీల్చుకున్నారు. ఆ తర్వాత నిందితుడిని భద్రతా సిబ్బందికి అప్పగించారు. పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. ఆ సమయంలో తాను ఎందుకు అలా చేశానో తెలీదని,

# కార్పొరేట్ వ్యవసాయంతో రైతు అనే పదం కనుమరుగు : నిమ్మల వెంకన్న,

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 29.

**-వ్యవసాయ కార్మికులపై ,ప్రభుత్వ విధానాలపై పోరాటాలు తప్పవు.**

**- బిజెపి ప్రభుత్వం కార్మిక రైతాంగ చట్టాలను కాల రాస్తుంది.**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు వ్యవసాయ కార్మికులు, చిన్న రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నిమ్మల వెంకన్న మాట్లాడుతూ రైతులు, కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. కనీస వేతనాల అమలులో లోపాలు, ఉపాధి హామీ పథకాలలో మార్పులు, కూలీలకు చెల్లింపుల ఆలస్యం వంటి సమస్యలు పెరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో పని అవకాశాలు తగ్గిపోవడంతో రైతు కుటుంబాలు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరగడం కూడా కూలీలకు పెద్ద దెబ్బగా మారిందని పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వంటి యంత్రాలు విస్తృతంగా వాడడం వలన వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. కార్పొరేట్ వ్యవసాయం పెరుగుతుండటం వల్ల చిన్న, మధ్య తరగతి రైతులు నష్టపోతున్నారని నాయకులు విమర్శించారు. దీంతో రైతులు అప్పులబారిన పడి ఆర్థికంగా కుదేలవుతున్నారని తెలిపారు. ఎరువుల ధరలు , సాగు ఖర్చులు పెరిగి దిగుబడులకు సరైన ధరలు లేకపోవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం పేరుతో అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు నిజంగా కూలీలకు, చిన్న రైతులకు అందడం లేదని విమర్శించారు. అదనంగా, వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక భద్రతా పథకాలు, పెన్షన్ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో లేకపోవడం వల్ల వారి జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని తెలిపారు. భూమి పంపిణీ, గృహ వసతి, ఉచిత వైద్యం వంటి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనాలు పెంచాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, చిన్న రైతులకు రక్షణ కల్పించే విధానాలు తీసుకురావాలని సంఘం డిమాండ్ చేసింది. సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు , గ్రామీణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టీ ఆర్ గారికికేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి సత్కరించాలి.

- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇందుకు చొరవ తీసుకోవాలి.
- కేంద్ర, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు ఎన్టీఆర్ అభిమాన సంఘాల విజ్ఞప్తి .

జన సముద్రం న్యూస్ మార్చి 29 బ్యూరో చీఫ్



తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవా లసందర్భంగా, పార్టీ వ్యవస్థాపకులు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల పెన్నిధి, ఆర్థిక స్తోమత లేని అనేక వర్గాలకు రాజకీయ అవకాశాలు, కల్పించి, పార్టీ పదవులలో, చట్టసభలలో, స్థానిక సంస్థలలో,కేంద్ర రాష్ట్ర మంత్రివర్గాలలో అవకాశం కల్పించిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికి జోహార్లు సమర్పిస్తూ, ఆ మహనీయునికి భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన భారతరత్న ఇచ్చి గౌరవించాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు రామావర్షుల. రవికుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ గారికి భారతరత్న మే నెల 28 (తెలుగు ప్రజల పండుగ) తేదీనాటికి కేంద్రం స్వర్గీయ ఎన్టీఆర్ గారికి భారతరత్న ప్రకటించే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ.. శ్రీ చంద్రబాబు నాయుడు గారు కృషి చేయాలని, ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చి సత్కరించాలని ఏపీ ప్రభుత్వం తీర్మానించాలని, ఎన్టీఆర్ అభిమానులు, కోట్లాదిమంది తెలుగు ప్రజలుకోరుతున్నారని ఎన్టీఆర్ అభి మానసంగం అధ్యక్షులు రామావర్షుల. రవికుమార్ తెలియజేశారు. పేద ప్రజల పెన్నిధి స్వర్గీయ ఎన్టీఆర్ అమర్ రహే

# జర్నలిస్టు సంక్షేమ సంఘం రీ. నె, (914/2015) మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మోకనపల్లి బద్రి ఎన్నిక,

- మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపురం మధుకర్ ఎన్నిక,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 29:





మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణంలో ఆదివారం రోజున నిర్వహించిన జె ఎస్ ఎస్(జర్నలిస్ట్ సంక్షేమ సంఘం) జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహణ అదేవిధంగా మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని మోకనపల్లి బద్రిని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా డి. వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపురం మధుకర్ ,జిల్లా ఉపాధ్యక్షులుగా రాజయ్య, శనిగారపు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామి, అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుషనపల్లి సతీష్ మాదాసు శ్రీకాంత్ యాదవ్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మోకనపల్లి బద్రి మాట్లాడుతూ నా మీద నమ్మకాన్ని ఉంచి జిల్లా అధ్యక్ష పదవి బహుకరించిన జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న జేఎస్ఎస్ జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు అదేవిధంగా ఇతర సంఘాల జర్నలిస్టు సభ్యులకు కాలుకు ముళ్లటిన ముందుంటానని జర్నలిస్టుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. మాసాని రమేష్, సిరిపురం మధుకర్, దుర్గం వెంకటేష్ ,కుశలపెల్లి సతీష్, డాక్టర్ స్వామి, ఠాగూర్ సుశీల్ ,శేఖర్ ,ఆంజనేయులు,శ్రీ కాంత్ యాదవ్, రవి, శనిగారపు వెంకటేష్, ఠాకూర్ సుశీల్ కుమార్, గంగాధరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ నేతల జోష్...

- అత్తింగల్‌లో ఎంపీ ఆదూరి ప్రకాష్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్న టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నేత తుళ్లూరి బ్రహ్మయ్య..
- అత్తింగల్, కేరళ:

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



కేరళ అత్యంగల్ పార్లమెంట్ సభ్యులు అధూరి ప్రకాష్ తో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మువ్వ విజయ్ బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య.

కేరళలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో అత్తింగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో తెలంగాణకు చెందిన ప్రముఖ నాయకులు తమ మద్దతు తెలియజేశారు. టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య అత్తింగల్ పార్లమెంట్ సభ్యులు ఆదూరి ప్రకాష్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. స్థానిక ప్రజలను కలిసి పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై విమర్శలు చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్‌కు మద్దతు అవసరమని తెలిపారు.

# ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 29.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల కేంద్రంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పినపాక మండల టిడిపి అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా..పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా అనేక పథకాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని నమ్ముకుని చాలామంది కార్యకర్తలు ఉన్నారని, వారి కృషితోనే పార్టీ బలంగా ఉందని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామస్థాయిలో తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలతో మమేకం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎస్.కె నబి సాహెబ్, రెబ్బల వీర మోహన్, కోడి రెక్కల సత్యం,కూనారపు నూకారావు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి చేయూత

జన సముద్రం ప్రతినిది శ్రీనివాస్.



ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు విటాయిపల్లికి చెందిన సభావత్ పంతు నాయక్ ఇంటి నిర్మాణానికి అదే గ్రామానికీ చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంచుకొండ పద్మ జగదీశ్ చేయూతనందించారు. ఆదివారం సొంత డబ్బులతో పంతు నాయక్.ఇంటి నిర్మాణానికి 25 సిమెంట్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 10వ వార్డు విటాయిపల్లిలో పేదలను ఆదుకోవడమే తన లక్ష్యమని తెలిపారు. గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ సాలయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, చంద్రు నాయక్, జంగా చారి, చిన్న మల్లయ్య, కిషోర్ నాయక్, మల్లేష్, వీరేశం, శీను, గోపి, మల్లేష్, అనిల్, చిన్న భద్ర తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో స్వామి వారికి 2వ వార్షికోత్సవ కళ్యాణం

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల రూరల్ ప్రతినిధి మార్చ్ 29




మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా తేదీ 31 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకుస్వామివారికి కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి కరములచే ప్రతిష్టించబడిన శ్రీ హనుమత్ సమేత సీతారాముల ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా 2వ వార్షికోత్సవం పురస్కరించుకొని స్వామివారికి కళ్యాణం తీర్థ ప్రసాద వితరణ, అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నందున

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వార్డు మెంబర్ కుమారస్వామి

వెల్దండ,మార్చి,30(జనసముద్రం న్యూస్)



మండల పరిధిలోని చేర్కూర్ గ్రామంలో గుదే ముత్యాలమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం మరణించడం జరిగింది, ఈ విషయాన్ని తెలుసుకున్న చేర్కూర్ ఐదవ వార్డ్ మెంబర్ సామ కుమారస్వామి మరియు గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అల్లిలుద్దీన్ మృత్యురాలి కుటుంబాన్ని పరామర్శించారు, వార్డు మెంబర్ కుమారస్వామి తక్షణ ఆర్థిక సాయంగా 3000 రూపాయలు అందజేయడం జరిగింది, అదేవిధంగా కుటుంబ అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఎప్పుడు అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు, కడప శీను, రాజు, సందీప్, శశికాంత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# వల్భాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

## గ్రామ సర్పంచ్ శ్వేత శ్రీనివాస్ చేతుల మీదుగా పనులు ప్రారంభం

ఎల్కతుర్తి మార్చి 29(జనసముద్రం)





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గి, గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడనున్నాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## నక్కలపల్లి ప్రగతి పథంలో మరో మైలురాయి: స్వచ్ఛందంగా ముందుకొచ్చిన టైర్ కంపెనీ!

**జనసముద్రం న్యూస్ మార్చ్ 29 చేవెళ్ల, మొయినాబాద్ మండలం, నక్కలాపల్లి.**

గ్రామ సమగ్ర అభివృద్ధిలో భాగంగా నక్కలపల్లి పంచాయతీ మరో కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. గ్రామ సర్పంచ్ శ్రీ మంగళారం యదయ్య గారి నిరంతర కృషి, పట్టుదలతో గ్రామంలోని ప్రధాన రహదారులు కొత్త రూపు సంతరించుకోనున్నాయి.

### రహదారుల విస్తరణ - బీటీ పనుల ప్రారంభం

సర్పంచ్ విన్నపం మేరకు సామాజిక బాధ్యతగా స్పందించిన కందావాడ టైర్ కంపెనీ యాజమాన్యం, గ్రామాభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు ముందుకు వచ్చింది.



ఇందులో భాగంగా,
నక్కలపల్లి నుండి కందావాడ టైర్స్ కంపెనీ వరకు రహదారి విస్తరణ మరియు నూతన బీటీ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి మల్లారెడ్డి పొలం కేతిరెడ్డిపల్లి రోడ్ నుండి నక్కలపల్లి గ్రామం వరకు రహదారి విస్తరణ పనులకు కూడా కంపెనీ యాజమాన్యం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఈ పనులను సర్పంచ్ గారు గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులతో కలిసి స్వయంగా ప్రారంభించారు. దశాబ్దాలుగా ఉన్న రవాణా కష్టాలను తీరుస్తూ, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నందుకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "గ్రామ ప్రజల సౌకర్యమే మా ప్రథమ ప్రాధాన్యత. అడిగిన వెంటనే స్పందించి, అభివృద్ధి పనులకు సహకరించిన టైర్ కంపెనీ యాజమాన్యానికి నక్కలపల్లి గ్రామ పంచాయతీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినా మంగళారం యదయ్య, గ్రామ సర్పంచ్. అభివృద్ధి పనుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్న సర్పంచ్ గారిని, తోడ్పాటు అందిస్తున్న కంపెనీ యాజమాన్యాన్ని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే నక్కలపల్లి రవాణా వ్యవస్థ పూర్తిగా మారిపోనుంది.

## తెలుగు రాజకీయాల్లో సంచలనం తెలుగుదేశం పార్టీ..!

- **44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో... ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 29 :**

తెలుగు రాజకీయాల్లో ఒక సంచలనం తెలుగుదేశం పార్టీ అని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కారంపూడి మండల కేంద్రంలో ఆదివారం పెద్దఎత్తున జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ శ్రేణులు ఎడ్లబండిపై ఎక్కించి, డిజే మోతలు నడుమ ఆయనకు ఘన స్వాగతం పలికారు. భారీ వాహన శ్రేణి నడుమ ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. అనంతరం అక్కడున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాల వేసి, ఘనంగా ఎమ్మెల్యే



జూలకంటి బ్రహ్మానందరెడ్డి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, భారీ కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం స్వర్గీయ ఎన్టీఆర్ ఎత్తిన జెండా, దేశ రాజకీయాల్లో చరిత్రను తిరగరాసిందన్నారు. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి, అన్నీ వర్గాల వారికి సమాన హక్కులను కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. ఆయన వేసిన బీజానికి దార్శనికులైన చంద్రబాబు ప్రాణం పోశారని, నేడు మహావృక్షంలా మారిన టీడీపీ తెలుగు



ప్రజలకు మంచి ఫలాలను అందిస్తోందని పునరుద్ఘాటించారు. పార్టీ సాధించిన విజయాలను ప్రజల విజయాలుగా భావించి, అన్నీ రంగాలను అభివృద్ధి పథంలో చంద్రబాబు,లోకేష్ ముందుకు తీసుకుపోతున్నారని వివరించారు. కార్యకర్తల త్యాగాల పునాదులపై నిర్మించిన పార్టీ టీడీపీ అని, రాజకీయ చరిత్ర పుటల్లో ఈ రోజు మరవనదని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్కునూరు మండలంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు...

- **ఈ సందర్భంగా దాచారం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ..**

**కుకునూరు 29 మార్చి 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనేది తెలుగుదేశం పార్టీ నినాదం అన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిసేట్టి నాగేశ్వరరావు (నాగు )..
కుక్కునూరు మండలంలో గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కుకునూరు మండల కేంద్రంలోని రామాలయం వద్ద గల టిడిపి జెండా వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించడం జరిగింది. కుక్కునూరు గ్రామం నుండి దాచారం గ్రామం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ స్థానిక నాయకులు మధుర వెంకటరమణ గారి ఆధ్వర్యంలో నిర్మించినా ఎన్టీఆర్ విగ్రహాన్ని కుక్కునూరు మండల టిడిపి అధ్యక్షులు మునిశెట్టి నాగు గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ సీనియర్



నాయకులు కోటగిరి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ గారు ఎంతో శ్రమతో పార్టీని నిర్మించి నాటి నుండి నేటి వరకు ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించాలని ఎన్టీఆర్ గారి పాలన కొనయాడినారు. టిడిపి మండల అధ్యక్షులు నాగు మాట్లాడుతూ దివంగత నేత ఎన్టీఆర్ గారు నాటిన మొక్కే ఈ టిడిపి పార్టీ అని ఆ మొక్క నేడు 44 సంవత్సరాలు పూర్తిచేసుకుని 45వ వసంతంలోకి అడుగుపెడుతుందని ఈ ప్రస్థానంలో తెలుగుదేశం పార్టీ సుమారు 25 సంవత్సరాలు అధికారంలో ఉందని పార్టీ గొప్పతనం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కూటమి నాయకులు వాడపల్లి లక్ష్మణాచార్యులు మాట్లాడుతూ ఎన్టీఆర్ గారు ప్రజల అభివృద్ధి ధ్యేయంగా సినిమాలకు స్వస్తి చెప్పి ప్రజల కొరకు పార్టీ ఏర్పాటు చేసి ఆయన తుది శ్వాస వరకు పార్టీ కోసం ప్రజల అభివృద్ధి కోసం పని చేశారని ఎన్టీఆర్



గొప్పతనాన్ని గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చుంచు సత్యనారాయణ సీనియర్ నాయకులు పులి శ్రీనివాస్ రావు దాచారం నాయకులు మధుర వెంకటరమణ గారు బొల్లు కృష్ణార్జున రావు కుక్కునూరు పంచాయతీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు బిజెపి పార్టీ మండల కార్యదర్శి మణికంఠ జనసేన మండల అధ్యక్షులు ములిసేట్టి యుగంధర్ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ మోదుంపొరపు వెంకన్న బాబు తదితర కోటమ్మ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమలలో ఘనంగా టిడిపి ఆవిర్భవ దినోత్సవం వేడుకలు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 29 ద్వారకాతిరుమల.**

తెలుగుదేశంపార్టీ స్థాపించి 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ద్వారకాతిరుమల పట్టణ పార్టీ అధ్యక్షుడు పాకనాటి శేషుబాబు ఆధ్వర్యంలో 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి , స్వీట్స్ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.... మండల వ్యాప్తంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు. పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, నేటికీ అదే స్ఫూర్తితో పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ



అన్నారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాస రావు ఎమ్మెస్సార్ ,ద్వారక తిరుమల మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు మొగతడకల లక్ష్మీ రమణి , ద్వారకాతిరుమల మండల యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ ,గోపాలపురం నియోజకవర్గ వాణిజ్యసెల్ అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ , ద్వారకా తిరుమల మండలం వాణిజ్య సెల్ అధ్యక్షుడు మహంకాళి గంగాధర్ ,ద్వారకాతిరుమల మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , ద్వారకాతిరుమల మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి ఊర్ల శ్రీను , ద్వారకాతిరుమల మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తేలు బాబి , ద్వారకాతిరుమల మండలం బీసీ సెల్ కార్యదర్శి రంగనాయకులు , గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గువ్వల మావుళ్ళు ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు , పంచాయతీ వార్డు సభ్యులు బొండాడ సత్తిబాబు , గ్రామ పార్టీ కమిటీ సభ్యులు దండు బాబా , కాండ్రకోట రాజు, గ్రామ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 29:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుకల ఘనంగా నిర్వహించారు. ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం అందరు స్వీట్ లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి44 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుందన్నారు. 44సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న లేకపోయినా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమం అభివృద్ధి అగ్రగామిగా నడుస్తోందన్నారు. ఒంటిమిట్ట మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారుఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి తుమ్మలగుంట ఈశ్వరయ్య స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ లాయర్ ఆదినారాయణ నామాల వెంకటయ్య పత్తి సుబ్బరాయుడు రోశయ్య శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ...అన్యాయానికి ఎదురు నిలిచిన శక్తి...అభివృద్ధి, సంక్షేమం కలగలిపిన పాలనకు మారుపేరు -- తెలుగుదేశం పార్టీ

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ మార్చితేది 29**

అల్లూరి జిల్లా మహానేత అన్న ఎన్టీఆర్ ఆలోచనలతో ఆవిర్భవించి..శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలోరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ...ఇప్పుడు యువనేత నారా లోకేష్ శక్తితో..భవిష్యత్తు కోసం మరింత బలంగా ముందుకు సాగుతోంది ..44 ఏళ్లుగా ప్రజల కోసం పోరాడుతున్న ఈ మహా ఉద్యమానికి వందనం ... పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలం లో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్రరావు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు దేశం



పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జి సి సి మాజీ చైర్మన్ శ్రీ యం వి వి ప్రసాద్ హాజరై, తెలుగు దేశం పార్టీ సివియర్ కార్యకర్తలు ను సన్మానించి, వృద్ధులు కు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వెంకటలక్ష్మి, బాలరాజు, సింహాచలం మరియు నాయకులు బాసి, రాజు బాబు, వీరయ్యదోర, అప్పలరాజు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. హృదయపూర్వక శుభాకాంక్షలు : చిరుమామిళ్ళ మధుబాబు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 29;**

తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటాలని మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ మహోన్నత పార్టీ తెలుగుదేశం పార్టీ. నేడు ప్రజాసేవలో, దేశసేవలో 44 వసంతాలు పూర్తి చేసుకోవడం గర్వకారణం. ఈ ప్రయాణంలో పార్టీని శక్తివంతంగా నడిపిస్తూ అభివృద్ధి, సంక్షేమం తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న విజనరీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయకత్వం ఎంతో స్ఫూర్తిదాయకం.



చిరుమామిళ్ళ మధుబాబు.

జెండా మోసిన ప్రతి కార్యకర్తకు, కష్టకాలంలోనూ పార్టీని నిలబెట్టిన ప్రతి నాయకుడికి ఈ సందర్భంగా తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి అంకితభావం, త్యాగం, సేవాస్ఫూర్తి తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. తెలుగు ప్రజల ఆశయాల సాధన కోసం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, దేశ ప్రగతికి కట్టుబడి... మరిన్ని విజయాలు సాధిస్తూ ముందుకు సాగుదాం అని మధుబాబు అన్నారు.

## వివాహశుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 29**

రామాపురం మండలం నీలకంఠరావుపేట వాసి సిఎస్ ఇంతియాజ్ అహమ్మద్ బావమరిది వివాహ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, అక్కడికి వచ్చేసిన నాయకులను కార్యకర్తలను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమీషన్ మాజీ చైర్మన్ ఇక్బాల్ అహమ్మద్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెళ్లి కుమారుని బంధువులు పాల్గొన్నారు



# మా వేట, ఆట అన్నీ అభివృద్ధి బాటే..!

- ఖబడ్దార్ పిన్నెల్లి పిచ్చికూతలు కూస్తే తాటతీస్తాం..!
- రెండు దశాబ్దాల రౌడీయిజంతో ఏం పీకారు?
- ఐదేళ్లల్లో ఆకాశమంతా అభివృద్ధిని ప్రజలు చూస్తారు..!
- 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 29 :**



కక్షలు లేవు, కార్పణ్యాలు అంతకన్నా లేవు.., దాడులు.., దౌర్జన్యాలు.., దందాలను ప్రోత్సహించేదే లేదు.. మా వేట.., ఆట.. అభివృద్ధి వైపే బాటలు వేస్తామని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి చెప్పారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్క్ సెంటర్ నందు జరిగిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ ఏర్పాట్లతో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి, ఎన్టీఆర్ సేవలను స్మరించుకుని నినాదాలు చేశారు. అనంతరం వేదికపై పార్టీ సీనియర్ నాయకులు, యాక్టీవ్ గా ఉండే కార్యకర్తలను, కేసుల్లో ఇబ్బంది పడిన కేడర్ ను ఘనంగా సన్మానించారు. వేలాదిగా తరలివచ్చిన శ్రేణుల సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పార్టీని స్థాపించి, దేశ రాజకీయాల్లో రికార్డులు తిరగరాసేలా 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కుతోందన్నారు. అనేక సంస్కరణలతో ఉమ్మడి ఏపీకి సుపరిపాలన అందించి, అసాధారణమైన శక్తిగా ఎన్టీఆర్ ఎదిగారని గుర్తు చేశారు. 21 నెలల కూటమి ప్రభుత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల కృషితో మాచర్ల నియోజకవర్గ ప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని చూస్తున్నారని చెప్పారు. వరికపూడిశెల, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు త్వరలో సాగు, తాగు నీటి కష్టాలు శాశ్వతంగా తొలగనున్నాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నేతృత్వంలో విద్యా, వైద్యం, రైతాంగ రంగాలకు ఇది సువర్ణయుగమని హర్షం వ్యక్తం చేశారు.

### ఖబడ్దార్ పిన్నెల్లి పిచ్చికూతలు కూస్తే తాటతీస్తాం..!

మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎమ్మెల్యే జూలకంటి ధ్వజమెత్తారు. సోషల్ మీడియాను అడ్డంపెట్టుకుని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే.., ఖబడ్దార్ పిన్నెల్లి తాటతీస్తామని హెచ్చరించారు. రెండు దశాబ్దాలుగా మాచర్లను పట్టిపీడించి, అక్రమాస్తులు కూడబెట్టారని విమర్శించారు. పిన్నెల్లి రక్కసి మూకల అంతం తరువాత నియోజకవర్గంలో దందాలు, దౌర్జన్యాలు, వ్యాపారులను పీడించే సంస్కృతికి చరమగీతం పాడామన్నారు. పిన్నెల్లి ముఠా ఒళ్లుదెగ్గరపెట్టుకుని మాట్లాడుకుంటే, తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కన్నెర్ర చేస్తే పక్క రాష్ట్రాలకు పారిపోయే పిరికి పందలు పిన్నెల్లి సోదర్లు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని, జాగ్రత్తగా నడుచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలయనూరులో అంజన్న బ్రహ్మ రథోత్సవ వేడుకలు.

**-ఏప్రిల్ 2న బ్రహ్మరథ రథోత్సవం.**

**-3న, ధ్వజారోహణం కార్యక్రమం.**

**కుందుర్పి, మార్చి 29, జనసముద్రం న్యూస్ :**



మండల పరిధిలోని మలయనూరు గ్రామంలో ఏప్రిల్ 1న నుంచి 3 వరకు 3రోజులపాటు గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవం జాతర మహోత్సవాలును నిర్వహిస్తున్నట్లు మల్లయనూరు గ్రామ సర్పంచ్, గోవిందమ్మ ఓబన్న, అర్చకుడు,సంజీవ స్వామి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు శనివారం పేర్కొన్నారు. ఆలయం వద్ద శనివారం రథోత్సవం మహోత్సవాలు ఆహ్వానం పత్రిక లును వారు చేతులు మిదుగా విడుదల చేశారు. ఏప్రిల్ 1న, ఉదయం గణపతి పూజ ,పంచ గవ్య, స్థాపనం ,వృత్తికరణం, రక్షాబంధన, కలస స్థాపన, మహా మంగళ హారతి, తీర్థ వినియోగం, ధ్వజరోహణం, గణపతి హోమం, రచ్చజ్ఞ హోమం ,వాస్తవం ,జపములు, నవగ్రహ హోమం, బలిహరణం, మూలమంత్ర జపాములు, శ్రీరామ తారక హోమం. బలిహరణం, ఏప్రిల్ 2న, మూల మంత్ర హోమం, రథాంగ హోమం ,పూర్ణ హుతి, మధ్యాహ్నం 12 గంటలకు జ్యోతుల ప్రదర్శన, మధ్యాహ్నం 12:5 శ్రీవారి బ్రహ్మోత్సవం ,12:30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం.,సాయంత్రం 4గంటలకు దూళోత్సవం నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమం జి ,గంగాధర,ఈ, నాగరాజులు ఆధ్వర్యంలో చేపట్టుతారు .. ఏప్రిల్ 3న, మధ్యాహ్నం 3:30 ని,కు ఉట్ల మానం ఉత్సవం నిర్వహిస్తారు . ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తాదులు ప్రసన్న అంజినేయ బ్రహ్మ రథోత్సవ మహోత్సవాలుకు విరివిగా విచ్చేసి స్వామి కృపకు పాత్రలు కావాలని వారు కోరారు.

# లింగపాలెం మండల పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు ఆధ్వర్యంలో

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి29**

టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లింగపాలెం మండలంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు పార్టీ జెండా ఎగరావేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ఆనాడు పేదవాడు గొంతుక తరుపున ఢిల్లీ నాయకులకు ఎదురొడ్డి పోరాడి గెలిచిన నాయకుడు భారతదేశంలో నందమూరి తారక రామారావు అని అన్నారు అప్పటి నుండి ఇప్పటి వరకు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ నాయకత్వంలో పార్టీ ముందుండి దూసుకుపోతుందని అన్నారు ప్రతి టీడీపీ కార్యకర్త శక్తి వంచన లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ గౌరవాన్ని కాపాడాలని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి యువత కష్టపడి పనిచేయాలని అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ నాయకత్వంలో చింతలపూడి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందని అన్నారు కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల పేద ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి, పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు ఈ సందర్భంగా ఆనాటి ఎన్టీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమన్ని గురించి బీసీ సెల్ నాయకులు పిల్లల శ్రీనివాస్ యాదవ్,ఎస్సీ సెల్ నాయకులు తాడేపల్లి దాసుబాబు వివరించారు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాలు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వటపత్రశాయి అలంకారంలో జనహిత రాముడు వైభవం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి29:**

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఉదయం స్వామివారు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి అందరినీ ఆకట్టుకున్నారు.ఉదయం 7.30 గంటలకు స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు భక్తిరసంతో నిండిపోయింది.అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.పురాణాల ప్రకారం జలప్రళయం సంభవించినప్పుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆనందంగా కనిపిస్తారు. ఆ దివ్యరూపాన్ని గుర్తుచేస్తూ





శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు కనువిందు చేశారు.భక్తుల కష్టాలను తొలగించి రక్షించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని స్వామివారు ఈ అలంకారం ద్వారా సందేశం ఇస్తున్నారని పండితులు తెలిపారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో కూడా విశేషంగా వర్ణించారు.ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, అధికారులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాడవాడలా పసుపు జెండా రెపరెపలు..!

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 29:**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం పసుపు జెండా(టీడీపీ జెండా) రెపరెపలాడింది. 5వ వార్డు చెన్నకేశవ కాలనీలో పార్టీ నాయకులు నర్రా రాముడు ఆధ్వర్యంలో, అలానే 27వ వార్డులోని పార్టీ యువ నాయకులు షేక్ మోషిన్, 18వ వార్డులోని గడియార స్తంభం సెంటర్ నందు పార్టీ నాయకులు మాచర్ల వాసు, 13వ వార్డు, వడ్డె ఓబన్న సెంటర్ నందు పార్టీ నాయకులు మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయా చోట్ల టీడీపీ పార్టీ జెండాలను ఆవిష్కరించి, అన్న స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రఘుదేవపురంలో ఎన్టీఆర్ కు నివాళులర్పిస్తున్న నాయకులు



ముగ్గుళ్ళ గ్రామంలో సీనియర్ నాయకులను సన్మానిస్తున్న నాయకులు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 29/ జనసముద్రం న్యూస్ :**

రఘుదేవపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. మండల అధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని గెడ్డం తిమ్మారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దె వెంకట కృష్ణ చౌదరి, పెందుర్తి అచ్చియ్య,కాంద్రు చంద్రశేఖర్, ఓబిలినేని కృష్ణ చైతన్య, సంగన చిన్న పోశియ్య, వలవల రాజా, బిక్కిన సతీష్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ముందుగా ముగ్గుళ్ళ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం పూలమాలలు వేసిన నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించి, గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను మండలాధ్యక్షులు గెడ్డం తిమ్మారావు ఆధ్వర్యంలో సత్కరించారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే నేడు తెలుగువారి నిజమైన పండుగ



ఎమ్మెల్యే రోషన్ కుమార్

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 29**

తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే తెలుగు ప్రజలందరికీ నిజమైన పండుగ రోజు అని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు. చింతలపూడి



మెయిన్ రోడ్డు తెలుగుదేశం వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. తెలుగు ప్రజలపై ఢిల్లీ పెత్తనానికి స్వస్తి పలికి తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి తెలుగుదేశం స్థాపించి 44 సంవత్సరాలుగా ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. టిడిపికి పటిష్టమైన క్యాడర్ ఉండడం, మూల స్తంభాలాంటి కార్యకర్తలు పార్టీకి ఉన్న బలమని తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరు అని ఎమ్మెల్యే రోషన్ కుమార్ కొనియాడారు.ముందుగా ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి ఎమ్మెల్యేరోషన్ కుమార్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారుఅనంతరం 1983 నుండి పార్టీలో కొనసాగుతూ పార్టీకి సేవలు అందించిన సీనియర్ కార్యకర్తలను, నాయకులను శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఘనంగా సన్మానించారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 29 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఏలూరు వాస్తవ్యులు ఎం. దీపికా చౌదరి కుటుంబ సభ్యులు రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏ ఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



దాతలకు నిత్యాన్నదాన బ్రాండ్ ను అందిస్తున్న ఏఈఓ

# తెలుగు ప్రజల గుండెచప్పుడు....తెలుగుదేశం పార్టీ:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...
- ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించి... టిడిపి జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే
- టిడిపి శ్రేణులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే రాము...
- పార్టీ ఆవిర్భావ దినోత్సవం మన ఇంటి పండుగ...
- దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ...టీడీపీ
- 'సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళ' న్న సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతున్నాం...
- యుగ పురుషుడు ఎన్టీఆర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో సాగుతున్నాం....

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చి 29.**



తెలుగు ప్రజల గుండెచప్పుడు.... తెలుగుదేశం పార్టీ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ అని ఆయన పేర్కొన్నారు.గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో.... పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ స్టేడియం వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము గజమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాము... టిడిపి జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ....తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అన్నారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అని నినదించిన అన్నా ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు వెళుతున్నామన్నారు.టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందనీ ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.ముందుగా టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే రాము 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నియోజకవర్గ పరిధిలోని సీనియర్ టిడిపి కార్యకర్తలను ఎమ్మెల్యే రాము, పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గోర్జి సత్యనారాయణ,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,కార్పొరేషన్ డైరెక్టర్లు సాయన పుష్పావతి, తెలుగు యువత అధ్యక్షుడు దండముడి చౌదరి,మజ్జాడ నాగరాజు, గుడివాడ,గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి,పార్టీ నాయకులు సాంబశివరావు, షేక్ జానీ షరీఫ్, ఇబ్రహీం, కంచర్ల సుధాకర్,యార్లగడ్డ సుధారాణి,తెలుగు మహిళలు, తెలుగు యువత, పార్టీ అనుబంధం విభాగాల నాయకులు.... పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి లో ఘనంగా 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 29**

లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందిలి.

తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ మరియు గ్రామ అధ్యక్షులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి, తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందిలి.యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పడం జరిగింది. 44 సంవత్సరాలు అయినా కూడా తెలుగుదేశం పార్టీ పేరు మారు మ్రోగుతోంది అంటే దానికి కారణం కార్యకర్తలే అని పేర్కొన్నారు

తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి ఇంతవరకు ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత మన తెలుగుదేశానికే దక్కుతుందని చెప్పడం జరిగింది భవిష్యత్తులో కూడా తెలుగుదేశానికి మంచి గుర్తింపు ఉండేలా కార్యకర్తలు, నాయకులు,పసుపు సైనికుల్లా పని చేసి, మళ్లీ అధికారంలోకి తీసుకొద్దామని ఆయన తెలియజేశాడు ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం , మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్ , మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు అంజాద్ భాష , యాగంటి పాపయ్య గారు, మండ్ల రామాంజనేయులు , బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్ గారు, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు గారు, కావలి ఆంజనేయులు రాచపల్లి జనార్దన్ రెడ్డి , సిద్ధక వెంకటరామిరెడ్డి,తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య ,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చిలకలూరిపేట నుండి నకరికల్లు వరకు రోడ్డు నాలుగు లైన్లు విస్తరణకు అనుమతి: నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు





**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, మార్చి 29;**

పల్నాడు జిల్లా లోని చిలకలూరిపేట – నకరికల్లు మధ్యలోని ఎన్ హెచ్ -167 ఏ జాతీయ రహదారి అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. దీన్ని నాలుగు వరసల జాతీయ రహదారిగా విస్తరించేందుకు రూ. 313.15 కోట్లతో నిర్మాణ కాంట్రాక్టర్ కు అనుమతి (ఎల్వోఏ)ను సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ ఆమోదిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మొత్తంగా ఓడరేవు – నకరికల్లు జాతీయ రహదారిలో భాగంగా.. ఓడరేవు నుండి చిలకలూరిపేట వరకు 90శాతం నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇప్పుడు చిలకలూరిపేట – నకరికల్లు వరకు రహదారి విస్తరణకు ఎల్ ఓఏ ఇచ్చారు.

దీని అభివృద్ధి ద్వారా ప్రయాణ సమయం తగ్గటం, వాణిజ్య, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, రోడ్డు భద్రత ప్రమాణాలకు మేలుకలిగిస్తుంది. పల్నాడు ప్రాంత అభివృద్ధికి నిరంతరం మద్దతు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కేంద్ర రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# ఎన్టీఆర్ ఆశయాలకు కట్టుబడి ముందుకు ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చి 29**

ఎన్టీఆర్ ఆశయాలకు కట్టుబడి ముందుకు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయచోటి లో నిర్వహించిన వేడుకల్లో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.లి

ఈ సందర్భంగా యుగపురుషుడు, పార్టీ స్థాపకుడు శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు.అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, ఎన్టీఆర్



ఆశయాలు ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని, ప్రజాసేవలో ముందుండటం ద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.లి



ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# చేగొండపల్లిలో టిడిపి కార్యాలయంలో 44వ ఆవిర్భావ దినోత్సవం... ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 29,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేగొండపల్లి టిడిపి కార్యాలయంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తిచేసుకుని 44వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చేగొండపల్లి టిడిపి పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు మంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్



కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ.. సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్నా నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీని స్థాపించారని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని ఆమె అన్నారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాల ఏర్పాటు, ట్యాంకు బండ్పై విగ్రహాలు, హుస్సేన్సాగర్లో అతిపెద్ద బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని ఆమె అన్నారు. సీనియర్ నాయకులకు సన్మానం చేశారు. అనంతరం వృద్ధులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చిక శివ, కొవ్వాసు శ్రీను, ముచ్చిక యోగి, ముచ్చిక సక్కుబాయి, విజయలక్ష్మి, ఆదమ్మ, తుర్రం శీను కొక్కెర కిరణ్, నరేష్ పోతరాజు, బుట్టాయిగూడెం యువసేన తదితరులు పాల్గొన్నారు.

# కన్నాపురం లో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి.. టిడిపి జెండా ఎగరవేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి.విద్యాసాగర్

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 29,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి.విద్యాసాగర్ ఆధ్వర్యంలో.... పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి, ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి కూటమి నాయకులు పువ్వుల మాలలు వేసి నివాళులు అర్పించారు, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, టిడిపి జెండా ఎగరవేసిన కన్నాపురం తెలుగుదేశం సీనియర్ నాయకులు గొడవర్తి. విద్యాసాగర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అన్నారు, సమాజమే



దేవాలయం – ప్రజలే దేవుళ్లు అని నినదించిన అన్నా ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు వెళుతున్నామన్నారు, టీడీపీ ఆవిర్భావం తర్వాతే దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు, సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందనీ గొడవర్తి.విద్యాసాగర్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కన్నాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి .

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 29 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నంద కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద




ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో యర్రం శెట్టి భద్రాజి స్వామివారి జ్ఞాపికను అందించారు.

# సీతానగరం కొత్త ఎస్సైగా వినయ్ ప్రతాప్

**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 29/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సైగా బి. వినయ్ ప్రతాప్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కాకినాడ సిసిఎస్ విభాగంలో పనిచేసిన ఆయన, బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ ప్రతాప్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## ఒంటిమిట్టలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 29:**
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుకల ఘనంగా నిర్వహించారు.
ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం అందరు స్వీట్ లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి44 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుందన్నారు. 44సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న లేకపోయినా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు.
తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమం అభివృద్ధి అగ్రగామిగా నడుస్తోందన్నారు. ఒంటిమిట్ట మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి తుమ్మలగుంట ఈశ్వరయ్య స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ లాయర్ ఆదినారాయణ నామాల వెంకటయ్య పత్తి సుబ్బరాయుడు రోశయ్య శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

## సింహ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల అభయం







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 29:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి 7 గంటలకు శ్రీ సీతారామలక్ష్మణులు సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.
కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతోస్వామివారినికీర్తిస్తుండగా,మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.
శ్రీవారి దశావతారాల్లో నాలుగవది నరసింహ అవతారం కావడం సింహం గొప్పదనాన్ని తెలియజేస్తోంది. యోగశాస్త్రంలోసింహంబలానికి(వహనశక్తి), వేగానికి (శీఘ్రగమన శక్తి) ఆదర్శంగా భావిస్తారు.
భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడు అని వాహనసేవలో అంతరార్థం.
ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముప్పై వసంతాల అపూర్వ కలయిక



**జనసముద్రం న్యూస్ మార్చి 29: డిండి :**
నల్లగొండ జిల్లా గుండపల్లి డిండి మండల కేంద్రంలోని నవచైతన్య ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1996-97 బ్యాచ్ విద్యార్థులు 30 వసంతాలు నిండిన సందర్భంగా డిండి గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులలైన గుజ్జ దామోదర్ రెడ్డి,శ్రీరామదాసు మధుసూదనాచారి, మహేశ్వరం యాదగిరి మరియు ఇతర ఉపాధ్యాయులతో పాటు పాఠశాలకు సిబ్బంది గా సేవలందించిన దొడ్ల ఎల్లమ్మ కు జ్ఞాపికలను అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పూర్వజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.స్వర్గస్తులైనటువంటి ఉపాధ్యాయులను,తోటి విద్యార్థులను స్మరించుకొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముచ్చర్ల విజయ్,కాసుల సురేష్ చారి,ఎలకుర్తి సంతోష్,జగత్ రెడ్డి,కాయితి కరుణాకర్ రెడ్డి,కొత్త విజయ్,నర్మదా, కవిత,అరుణ,మాడిశెట్టి సత్యం,నవీన్ రెడ్డి,నూకం శ్రీను,యాదగిరి,వెంకటేష్,నాగేశ్వరరావు,లక్ష్మీపతి,వావిళ్ళ తిరుపతి,రాజేందర్,జమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ మార్చి 30 :**
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్ సి రిపోర్టర్ అలవాల రవికుమార్ తెలంగాణ తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజూర్నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి నియోజకవర్గ ఇన్చార్జి మండల వెంకటేశ్వర్లు గౌడ్ కలసి ప్రారంభించిన
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

## అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్య అభివృద్ధి, భీమారంలో 'ఉల్లాస్ 'పరీక్షలు నిర్వహణ,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 29:**
భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం వయోజనులకు నిర్వహించిన 'ఉల్లాస్' వయోజన విద్య పరీక్షలను భీమారం మండల ఎంఈఓ శ్రీనివాస్, ఏపీఎం శ్రీనివాస్ గౌడ్, పరిశీలించారు. మొత్తం 45 మంది అభ్యర్థులకు గాను 35 మంది హాజరైనట్లు ఐకెపి ఎపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.
కార్యక్రమంలో సీఆర్పీ సాగర్, ఇన్విజిలేటర్లు రవీంద్ర చారి,అరుణ,దేవిక,సీసీరాజ్యలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కళ్యాణానికి తిరుమల శ్రీవారి లడ్డూలు సిద్ధం

### 85 వేల లడ్డూల ప్యాకింగ్‌లో పాల్గొన్న 300 మంది శ్రీవారి సేవకులు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 29:**
తిరుమల, 2026 మార్చి 29: ఏప్రిల్ 01వ తారీఖున ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు 85 వేల తిరుమల శ్రీవారి లడ్డూలు సిద్ధమయ్యాయి.
తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ - 1లో శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్‌ను ఆదివారం టీటీడీ ఒక బృహత్కార్యక్రమంగా నిర్వహించింది.
ఈ లడ్డూల ప్యాకింగ్ కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు అపార భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు.
తిరుమల ఎస్టేట్స్ అధికారి మరియు డిప్యూటీ ఈవో (పరకామణి ఇన్‌ఛార్జ్) శ్రీ వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1 గంట వరకు నిరంతరాయంగా సాగింది.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ చైర్మన్ బీఆర్. నాయుడు, ఈవో ఎం. రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు సుమారు 200 మంది మహిళా సేవకులు, 100 మంది పురుష సేవకులు కలిసి ఐదు గంటలపాటు అంకితభావంతో సేవలందించారని తెలిపారు.
లడ్డూల ప్యాకింగ్, లోడింగ్, రవాణా వంటి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.
ఈ కార్యక్రమంలో టీటీడీ శ్రీవారి సేవా సదన్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## టిడిపి హయంలో 20 లక్షల కోట్లు పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉద్యోగాలు. .

### రాష్ట్ర మాజీ డైరెక్టర్. కొమరా వెంకట నరసయ్య






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 29:**
భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 20 లక్షల కోట్ల రూపాయల నూతన పెట్టుబడులను చంద్రబాబు సారధ్యంలోని ఫ్రంట్ ప్రభుత్వం నూతన పరిశ్రమల స్థాపన కోసం ఆకర్షించడం జరిగిందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట్ నర్సయ్య అన్నారు. ఈ 20 లక్షల కోట్ల రూపాయల నూతన పెట్టుబడులతో పరిశ్రమలను ఏర్పాటు చేయుట ద్వారా సుమారు 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఇది చంద్రబాబు సమర్థ నాయకత్వం ద్వారా మాత్రమే సాధ్యమైందని ,మరెవ్వరికీ సాధ్యం కాదని అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట హరిత హోటల్ లో ఆదివారం మీడియా తో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, పేదల అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ తమ ఆశయ సాధన మేరకు దేశంలోనే ప్రప్రదంగా కిలో రెండు రూపాయలబియ్యాన్నిప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే ఆడబిడ్డలకు తండ్రి ఆస్తిలో సమభాగాన్ని పొందే విధంగా 1985లో చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. స్వర్గీయ రామారావు ఆశయ సాధన కోసం నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీని అభివృద్ధి పదం వైపు పరుగులు పెట్టిస్తూ దేశవ్యాప్తంగా ఆంధ్ర రాష్ట్రం వైపు పెట్టుబడిదారులు పారిశ్రామికవేత్తలు చూసే విధంగా పరిపాలన సాగిస్తున్నారని ప్రశంసించారు. ఇటీవల అనకాపల్లి వద్ద లక్ష యాభై వేలకోట్లతో నూతనంగా ప్రారంభించిన స్టీల్ పరిశ్రమ దేశ చరిత్రలో నిలిచిపోతుందని, దీనికి ప్రధాన కారణమైన లోకేష్ చొరవ కూడా యువకులలో గుర్తుండిపోయే అంశమని వెంకట నరసయ్య అన్నారు. సమర్థమైన పాలన ద్వారా అనేక సంక్షేమ పథకాల ద్వారా నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రాన్ని ఈరోజు దేశవ్యాప్తంగా గుర్తించుకునే విధంగా చంద్రబాబు తన పరిపాలన సమర్థతతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని ఆయన అన్నారు.
తెలుగుదేశం పార్టీలో గడచిన 43 సంవత్సరాలుగా ఉంటున్న సీనియర్లను ముఖ్యమైన నాయకులను కార్యకర్తలను విస్మరించే విధానాలు పార్టీలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. 2019లో, మరియు 2024 అసెంబ్లీ ఎన్నికలలో వైయస్సార్ పార్టీకి పనిచేసిన నాయకులకు అధిక ప్రాధాన్యమిస్తూ పదవులు, పనులు, ప్రాధాన్యత, వారికే ఇచ్చే విధంగా రాజకీయాలు నడుస్తున్నాయని, ఈ విషయాలను పార్టీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులకు అధికారం లేనప్పుడు తెలుగుదేశం పార్టీ ఒక పునరావాస రాజకీయ కేంద్రంగా మారడం చాలా దురదృష్టమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గారు 53 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో అక్రమంగా నిర్బంధించినప్పుడు కేవలం ఒక నిమిషం కూడా రోడ్లపై కొచ్చి నిరసన వ్యక్తం చేయని కొందరు నాయకులు నేడు పార్టీలో పెత్తనం చేస్తున్నారని ఇది చాలా విచారకరమని పనిచేసే నాయకులకు ఇది చాలా బాధాకరమైన విషయమని, అలాంటి వారికే ప్రాధాన్యత ఇవ్వడం తగదని ఆయన అన్నారు. పార్టీ కోసం అధికారంలో లేనప్పుడు కూడా పనిచేసిన నాయకులు నేడు నిరాదరణకు గురి అయ్యారని పార్టీ అధినేత ఈ నెల ఒకటో తారీఖున ఒంటిమిట్టకు రానున్న సందర్భంగా ఈ విషయాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన చెప్పారు. 1983 నుంచి ఇప్పటివరకు టిడిపిలో ఉన్న కీర్తిశేషులు బండారు రత్న సభాపతి, పసుపులేటి బ్రహ్మయ్య మినహా మిగతా అందరూ ఇతర పార్టీల నుండి వచ్చిన వారే అని అని ఆయన అన్నారు. కొత్తగా వచ్చే ప్రతి ఇంచార్జి తమ సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని పార్టీ కోసం పనిచేసే నాయకులకు సీనియర్లను చేయకుండా రాజకీయాలు చేయడం దురదృష్టకరమని వెంకట నరసయ్య అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్థ నాయకత్వం ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళ్లకుంటే, పార్టీకి గడ్డు పరిస్థితులు ఎదరవడం ఖాయమని అన్నారు. నిన్న మొన్న జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇన్చార్జిగా వ్యవహరించుకుంటే కచ్చితంగా జడ్పిటిసి ఎన్నికను కోల్పోయి ఉండేవారమని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ మళ్లీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఇక్కడ పనిచేయరని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సమర్థ నాయకత్వం ఆధ్వర్యంలో స్థానిక సంస్థలను ఎదుర్కొనే విధంగా పార్టీ నాయకులను కార్యకర్తలను నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చంద్రబాబునాయుడు గారికి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు నంది మండలం ప్రభాకర్ రాజు, మామిళ్ల ఈశ్వరయ్య, అడ్వకేట బి .రామ్ దాస్ పల్నూరు దత్తాత్రేయులు, పామూరు సుబ్రహ్మణ్యం, డాక్టర్ శివకుమార్, పుత్త రామచంద్రయ్య, కే రామ్మోహన్, నాయుడువెంకటసుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంక్షేమ సంఘం రీ. నె, (914/2015) మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మోకనపల్లి బద్రి ఎన్నిక, మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపురం మధుకర్ ఎన్నిక,

**జనసముద్రం న్యూస్,మార్చి 29**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ :**
మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణంలో ఆదివారం రోజున నిర్వహించిన జె ఎస్ ఎస్(జర్నలిస్ట్ సంక్షేమ సంఘం) జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహణ అదేవిధంగా మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని మోకనపల్లి బద్రిని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా డి. వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపురం మధుకర్ ,జిల్లా ఉపాధ్యక్షులుగా రాజయ్య, శనిగారపు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామి, అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుషనపల్లి సతీష్ మాదాసు శ్రీకాంత్ యాదవ్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు





ఈ సందర్భంగా మోకనపల్లి బద్రి మాట్లాడుతూ నా మీద నమ్మకాన్ని ఉంచి జిల్లా అధ్యక్ష పదవి బహుకరించిన జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.
అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న జేఎస్ఎస్ జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు అదేవిధంగా ఇతర సంఘాల జర్నలిస్టు సభ్యులకు కాలుకు ముల్లటిన ముందుంటానని జర్నలిస్టుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. మాసాని రమేష్, సిరిపురం మధుకర్, దుర్గం వెంకటేష్ ,కుశలపెల్లి సతీష్, డాక్టర్ స్వామి, ఠాగూర్ సుశీల్ ,శేఖర్ ,ఆంజనేయులు,శ్రీ కాంత్ యాదవ్, రవి, శనిగారపు వెంకటేష్, ఠాకూర్ సుశీల్ కుమార్, గంగాధరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

